విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 19, నవంబరు -2024 4 పేజీలు

ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

వింజమూరు ప్రభుత్వ వైద్యశాలను వంద పడకలు చేయండి :అసెంబ్లీలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : మెట్ట ప్రాంత వాసుల ఆరోగ్య భద్రత కోసం స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ శాసనసభలో అధ్యక్ష అంటూ తమ వాణి ని వినిపించారు. సోమవారం ప్రశ్నోత్రాల సమయంలో ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన తన నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉన్నందున డయాలసిస్ పేషెంట్లు అధికంగా ఉన్నారని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని సభాముఖంగా తెలియజేశారు. అదేవిధంగా వింజమూరు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినందుకు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. అత్యవసర చికిత్స కోసం ఎటు చూసిన 100 కిలోమీటర్ల పై పడి వెళ్ళవలసిన అవసరం ఉన్నందున మెట్ట ప్రాంత వాసులకు అత్య వసర చికిత్సలు ప్రభుత్వ వైద్య శాలలో

ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని వింజమూరు వైద్యశాలను వంద పడకలకు పెంచాలన్నారు. మెట్ట ప్రాంత వాసుల గొంతుక అసెంబ్లీలో వినిపిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల ను సీనియర్ సిటిజల్లు అభినందనలు తెలియజేస్తున్నారు.

పేదల ఇంటి స్థలాల కోసం సిపిఐ,వ్యవసాయ కార్మిక సంఘం నిరసన ర్యాలీ

విశాలాంధ్ర కందుకూరు రూరల్:నిరుపేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో నిరసన ర్యాలీ ప్రదర్శించి అనంతరం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజకు అర్జీలు అందజేశారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పోకూరు మాలకొండయ్య, కందుకూరు నియోజకవర్గ సిపిఐ

కార్యదర్శి బూసి సురేష్ బాబులు మాట్లాడుతూ మాట్లాడుతూ కందుకూరు పట్టణానికి సుదూరంగా మండలంలోని కొండి కందుకూరు గ్రామం వద్ద కందుకూరు పట్టణ వాసులకు ఇళ్ల స్థలాలను కేటాయించారని అయితే అక్కడికి వెళ్లేందుకు ఎవరు సుముఖంగా లేరని అన్నారు. జగనన్న ఇచ్చిన చాలీచాలని ఇళ్లల్లో కుటుంబాలు ఉండాలి అంటే సాధ్యమయ్యే పని కాదని వారికి గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలం కేటాయించాలని కోరారు.

ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏ మాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతర్ చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళిందన్నారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలు పట్ల సుముఖత చూపలేదని, పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం లక్ష ఎనభై వేలు మాత్రమే ప్రకటించారన్నారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేమని పేదలెవ్వరు కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదని, ప్రస్తుత ప్రభుత్వం అయినా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి స్థలాల కేటాయింపులు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమేనని, సిమెంట్, ఇటుక, ఇనుము, కంకర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రు.5 లక్షలకు పెంచి గృహ నిర్మాణం మంజూరు చేయాలని కోరారు. పేదల ఇల్లు నిర్మాణానికి సిమెంటు, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాస యోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి గత వైసిపి ప్రభుత్వం

2

ప్రజలకిచ్చిన హామీకి నిధులేవీ.? : ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: శాసన మండలిసమావేశ మందిరంలోఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీబడ్జెట్ లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీకి కూడా నిధులు కేటాయించలేదన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు మంచిపిఆర్ సి, పెండింగ్ డి ఏలతో పాటు,మొదటి నెలలోనే ఐఆర్ ఇస్తామని చెప్పడమే కాకుండా గత

ప్రభుత్వం తీసుకువచ్చిన జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ లేదా సమానమైన పెన్షన్ తీసుకొస్తామని ఉద్యోగులకు ఎన్నో ఆశలు పెట్టి ఈరోజు కూటమి ప్రభుత్వం వాటి గురించి బడ్జెట్ లో ఊసు అయినా ఎత్తకుండా మోసం చేసిందని అన్నారు.ఉద్యోగస్తులకు ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు ఇస్తామని టిడిపి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ.దాన్ని అమలు చేయకుండా ఈ రోజు 4,5వ తేదీల్లో ఉద్యోగస్తులకు వేతనాలు అందిస్తున్న పరిస్థితి తలెత్తిందన్నారు.ఈరోజు ఉద్యోగస్తులు తమకు వెంటనే ఐఆర్ ప్రకటించాలని కోరుతున్నారని తెలిపారు.గతంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఫస్ట్ క్యాబినెట్ మీటింగ్ లో ఉద్యోగస్తులకుఐ ఆర్ ఇవ్వడం జరిగిందన్నారు.కోవిడ్ఉన్నప్పటికీ ఉద్యోగస్తులు అందరికీ పూర్తిస్థాయిలో వేతనాలు ఇచ్చిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వామని గుర్తు చేశారు. లోకేష్ యువగళం పేరుతో యాత్ర చేపట్టి యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉద్యోగాలు వచ్చేలోపు ప్రతి యువతకు రూ.3వేలు నిరుద్యోగభృతి అందిస్తామన్నారు. బడ్జెట్లో ఉద్యోగ కల్పన విషయంలో కానీ నిరుద్యోగ భృతి అందించే విషయంలో కానీ ఎలాంటి ప్రస్తావనే లేదన్నారు.తమ ప్రభుత్వం వస్తే వాలంటీర్లకు5 వేలు కాదు పదివేల వేతనం అందిస్తామని చెప్పి ఈ రోజు 2 లక్షల 35 వేల మంది వాలంటీర్లను కూటమి ప్రభుత్వం నిలువున ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు.అమ్మ ఒడి పేరుతో ప్రతి తల్లికి రూ.15 వేలుఇస్తుంటేచంద్రబాబు నాయుడు స్కూల్కి వెళ్లే ప్రతి బిడ్డకు15000 ఇస్తామని.. చెప్పి ఆ పథకానికి బడ్జెట్లో అరకొర నిధులు కేటాయించి.. తల్లులను మోసం చేయడానికి తయారయ్యారని అన్నారు .గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 1850 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉంటే వాటిని జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత క్లియర్ చేయడం జరిగిందని తెలిపారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ : కమిషనర్ సూర్యతేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ - 17, అకౌంట్స్ - 2, టౌన్ ప్లానింగ్ - 12, ఇతర విభాగాలు - 3, మొత్తం 34 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు.అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777, 0861-2316777 హెల్ప్ లైన్

2

విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం : ఎస్పి కృష్ణకాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులనుజిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో యస్పి మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం85ఫిర్యాదులువచ్చాయి వచ్చిన ఫిర్యాదుల్లో దర్గామిట్ట పరిధికి చెందిన ఆషా అనే మహిళ ఇంటిలో ముత్తుకూరుకు చెందిన అరవింద్ అనే వ్యక్తి అద్దెకు ఉంటూ, ముసలి వారు, అనాధపిల్లలకు ఆశా ఫౌండేషన్ అనే ట్రస్ట్ ఏర్పాటు చేద్దామని, తద్వారా రెట్టింపు నగదు సంపాదించవచ్చని చెప్పినా దగ్గర నాకు తెలిసిన వారి వద్ద 80 లక్షలు నగదు తీసుకొనిఏటో వెళ్లిపోయాడన్నారు. ఆచూకీ కనుగొని, విచారించి న్యాయం చేయాలని కోరారు.బుచ్చికి చెందిన వ్యక్తికి కొత్త నంబర్ నుండి కాల్ వస్తే లిఫ్ట్ చేయగా, వెంటనే ఫోన్ హ్యాక్ అయినట్లు, తన క్రెడిట్ కార్డు లో ఉన్న 54,949ను డ్రా చేసినట్లు ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి న్యాయం చేయాలని ఆదేశించారు. అల్లూరుకి చెందిన వ్యక్తి లోన్ యాప్ ద్వారా నగదు తీసుకొని కట్టేసినట్లు, అయినా ఇంకా కట్టాలని లేకపోతే తన నకిలీ ఫోటోలు మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు పంపుతానని బెదిరిస్తూ వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేయగా, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించిన యస్పి. వేదాయపాలెం పరిధికి చెందిన మహిళకు, జి.బెనర్జీ అనే వ్యక్తి ప్రముఖ బ్యాంక్ నందు ఉద్యోగం ఇప్పిస్తానని 10 లక్షలు తీసుకొని మోసం చేసాడని, అదేవిధంగా వెంకటాచలం పరిధికి చెందిన వ్యక్తిని ప్రకాశంనకు చెందిన రవితేజ అనే వ్యక్తి 7.50 లక్షలు నగదు తీసుకొని సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసాడని, విచారించి న్యాయం చేయాలని విలపించగా, వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మర్రిపాడు పరిధికి చెందిన వ్యక్తిని,ప్రసాద్,వెంకట సుబ్బయ్య అనే వాళ్ళు తన ఇంటికి వచ్చి కులం పేరుతో దూషించారని, దాడి చేసి బెదిరించారన్నారు. వారి నుండి ప్రాణహాని ఉందని, విచారించి న్యాయం చేయాలని కోరారు.కసుమూరు పరిధికి చెందిన వృద్ధుని కష్టపడి సంపాదించిన భూమిని తన కుమారులు లాక్కున్నారని, డాకుమెంట్స్ కూడా ఇవ్వడంలేదని విచ రించి న్యాయం చేయాలని కోరారు.ఆత్మకూరు పరిధికి చెందిన మహిళను తన భర్త, అత్తమామలు, మరిది, ఆడపడుచులు వేధిస్తూ, హింసిస్తున్నారని, అదేవిధంగా ముసునూరుకు చెందిన మహిళను తన భర్త ఇంటి నుండి గెంటివేసారని, విచారించి న్యాయం చేయాలని, కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబాన్ని చక్కదిద్దాలని విన్నవించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ జి.కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సౌజన్య, గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ : కమిషనర్ సూర్యతేజ

(మొదటి పేజీ తరవాయి)

నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.వివిధ మధ్యమాల ద్వారా కంట్రోల్ సెంటర్ కు గత వారంలో 75 ఫిర్యాదులను అందుకున్నామని, వాటిలో 60 సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించామని కమిషనర్ వివరించారు. అనంతరం కార్యాలయంలోని సమావేశ మందిరంలో హౌసింగ్ విభాగం అధికారులు, సచివాలయ ఆమెనిటీస్ కార్యదర్శులు, వీఆర్వోలతో సమీక్ష సమావేశాన్ని కమిషనర్ నిర్వహించారు. హౌసింగ్ విభాగం ద్వారా లబ్ధిదారులకు గృహాల కేటాయింపులో తలెత్తుతున్న వివిధ రకాల సమస్యలను సమావేశంలో చర్చించారు. అనర్హులుగా ఉన్న లబ్ధిదారులకు సంబంధించిన ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వేగవంతంగా మంజూరు చేయాలని కమిషనర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాలనీలో గృహాల కేటాయింపు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అదనపు కమిషనర్ నందన్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఐ,వ్యవసాయ కార్మిక సంఘం నిరసన ర్యాలీ

(మొదటి పేజీ తరవాయి)

హయాంలో ఏర్పాటు చేసిన లేఔట్లను మార్పు చేసి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాల కేటాయించటంతో పాటు రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.బాలకోటయ్య, ఏఐటి యుసి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే.మురళి, వై ఆనందమోహన్,నాయకులు నత్తా రామారావు, బాల బ్రహ్మాచారి, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ దుర్గాప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్య క్షురాలు కాకుమాని రవణమ్మ,నాయకులు పులి నాగేశ్వరరావు,సిపిఐ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం: యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం మండలం మహాసభ జరిగింది.ఈ మండల మహాసభలో జిల్లా అధ్యక్షులు వివిశేషులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకుచెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, పాఠశాలల పని వేళల్లో మార్పుతగదని గ్రామీణ ప్రాంతాలలో ఈ టైం టేబుల్ విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలియజేశారు. అలాగేలయాప్ భారం తగ్గించాలని జీవో 117 రద్దు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల మీద పని భారంపెరిగిందే గాని తగ్గలేదన్నారు ఉపాధ్యాయుల పని భారాన్ని, పెంచినటువంటి యాప్ లను తగ్గించాలని పాఠశాలల పని వేళలు మార్పులు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే.నాగిరెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించినారు బుచ్చిరెడ్డిపాలెం మండల శాఖ నూతన కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది. యుటిఎఫ్ బుచ్చిరెడ్డిపాలెం మండలం నూతనఆఫీస్ బ్యారర్స్‌గా క్రింది వారిని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు బివి.ప్రసాద్ అధ్యక్షులుజెడ్ కృష్ణ మోహన్ అసోసియేట్ అధ్యక్షులు దొరసానమ్మ, ప్రసాద్.ప్రధాన కార్యదర్శి ఎస్ హజరత్ బాబు కోశాధికారివి వేణుగోపాల్‌లను ఎన్నుకున్నారు.

అధునాతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థకు ప్రణాళికలు- కమిషనర్ సూర్యతేజ

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : నగరవ్యాప్తంగా ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ చర్యలలో భాగంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్. పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నగరంలోని ఏడు కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్‌లను ఏర్పాటు చేసే ట్రాఫిక్ క్రమ బద్ధీకరణకు పటిష్టమైన చర్యలు తీసుకోనున్నామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. ఈ మేరకు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, మాట్రిక్స్, ఎస్.పి.టి. నెట్వర్క్ కంపెనీ ప్రతినిధులతో సోమవారం జిల్లా ఎస్పీ, కృష్ణ కాంత్‌తో కలసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటిలిజెంట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు మొదటి దశలో భాగంగా ఏసీ కూరగాయల మార్కెట్ కూడలి, కె.వి.ఆర్ పెట్రోల్ స్టేషన్ కూడలి, కనకమహల్ కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్ లను ఏర్పాటు చేసి పరీక్షించనున్నామని తెలిపారు. రెండవ దశలో భాగంగా డీపీఓ సెంటర్, హరనాధపురం కూడలి, రామలింగాపురం కూడలి, విఆర్ కళాశాల కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ప్రాజెక్టును చేపట్టిన ఎస్ పి టి నెట్వర్క్ సంస్థతో రెండు సంవత్సరాల నిర్వహణ ఒప్పందం మేరకు 1.39 కోట్ల రూపాయలతో ప్రాజెక్టు మొత్తాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం విత్ పొల్యూషన్ మానిటరింగ్ కంట్రోలర్ ప్రాజెక్టులో భాగంగా సెంట్రలైజ్డ్ సిస్టం కంట్రోల్, గ్రీన్ చానెల్,కేబుల్ ఫ్రీ డ్రైవ్ బై వైర్, సెల్ఫ్ అడాప్టింగ్ కంట్రోల్, మల్టీ పీరియడ్ కంట్రోల్ వంటి వివిధ అత్యాధునిక అంశాలను జోడించి ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలియజేశారు.అతి తక్కువ విద్యుత్ వాడకంతో పాటు నిర్వహణ ఖర్చు అతి తక్కువలో ఉండటం ప్రత్యేకతగా గుర్తించామని, వాటితో పాటు వాటర్ ప్రూఫ్, డస్ట్ ప్రూఫ్, వెదర్ ప్రూఫ్ వంటి క్వాలిటీ అంశాలతో అధునాతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలను ప్రతిష్టంగా తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు. ఇంటలిజెంట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన అన్ని ప్రణాళికలను పూర్తి చేసి అమలు దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ జనాభా పెరుగుదలకు అనుగుణంగా సుమారు రెండు నెలలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరిస్తామని, రాబోయే రోజుల్లో ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించని వారికి వీటి ద్వారా నే అపరాధ రుసుములు కూడా విధించడం జరుగుతుందని తెలిపారు.

మాజీ మంత్రి కాకాణీతో ఆదాల భేటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి సోమవారం సాయంత్రం జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డితో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పలు అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, ఏసు నాయుడు, మల్లుసుధాకర్ రెడ్డి, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, కొండేటి నరసింహరావు, హంషిద్ అలీ, స్వర్ణ జీవన్ ప్రసాద్, జాకీర్, బెల్లంకొండ వెంకయ్య, మొయినుద్దీన్, కరీం, పఠాన్ అస్లాం తదితరులు ఉన్నారు.

కావలి ఆర్డీవో కార్యాలయం గ్రీవెన్స్‌లో 10 అర్జీలు

విశాలాంధ్ర-కావలి:కావలి డివిజనల్ రెవిన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణకు డివిజన్ పరిధిలోని ప్రజల నుంచి వివిధ సమస్యలపై పది అర్జీలు ఇచ్చారు. ఐదు అర్జీలు రెవిన్యూ సమస్యలపై వినతులు అందగా, ఒకటి సంక్షేమ హాస్టల్‌లో శిధిలావస్థకు చేరిన భవనాలు నిర్మించాలని, మరొకటి ఉపాధి హామీపై పనులు చేపట్టాలని, చౌక ధరల దుకాణాల డీలర్ షిప్ లపై 2అర్జీలు రాగా, కావలికి చెందిన ఓ వ్యక్తి దొంగతనం జరిగిన ఎఫ్ఐఆర్ కాపీ నకలు ఇప్పించగలరని కావలి ఆర్డిఓ వంశీకృష్ణకు ఫిర్యాదులు అందజేశారు.

ఆయుర్వేద వైద్యుడిపై ప్రజల్లో మంచి ఆదరణ

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండలం సర్వాయపాలెం ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాజా నరసింహంపై ప్రజల్లో మంచి ఆదరణ వస్తుంది. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ సర్వాయపాలెం ఆయుర్వేద ఆసుపత్రి పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకు దగ్గరైనారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, చిత్తశుద్ధి,నిబద్ధత పాటిస్తూ ఆస్పత్రి పరిధిలో ఉన్న రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. రోగుల పట్ల ఓపికతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో మంచి వైద్యుడిగా పేరు తెచ్చుకున్నారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో హస్తవాసి ఉన్న వైద్యుడిగా పేరుగాంచారు. ప్రస్తుతం ఇంగ్లీష్ వైద్యం వైపు చూసే ప్రజలు ప్రస్తుతం ఆయుర్వేద వైద్యం కోసం సర్వాయపాలెం ఆయుర్వేద ఆసుపత్రికి రోగులు వస్తున్నారంటే ఆ వైద్యుడి అందిస్తున్న వైద్య సేవలు ఈ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. దీర్ఘకాలిక వ్యాధులను సైతం నయం చేస్తూ ఆయుర్వేదం వైపు రోగులు వచ్చే విధంగా వైద్య సేవలు మెరుగ్గా అందిస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఆ ప్రాంతంలో ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఉన్నప్పటికీ ఈ వైద్యుడు అక్కడ విధి నిర్వహణలో మెరుగైన వైద్య సేవలు అందించడంతో ప్రజల్లో ఆయుర్వేదిక్ వైద్యంపై ప్రజలు దృష్టి సారిస్తున్నారు. అంతేకాకుండా ఆ ఆస్పత్రి స్లాబ్ పై కప్పు శిథిల వ్యవస్థలో ఉండటంతో తన సొంత నిధులు ఖర్చుపెట్టి ఆసుపత్రి ఆధునీకరణ చేశారు. రోగులు ఇబ్బంది పడకుండా మంచి నీటి సౌకర్యం కల్పించారు. అత్యవసర పరిస్థితులలో రాలేనప్పుడు ముందుగానే నోటీస్ బోర్డుపై ఈరోజు సెలవులో ఉన్నాను. మళ్లీ పలానా రోజు విధుల్లోకి వస్తున్నట్లు సమాచారం ఇస్తారు. దానివల్ల రోగులు సమాచారం తెలుసుకుని ఆ వైద్యుడు వచ్చిన రోజు రోగులు ఆయుర్వేదిక్ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారు. ఆయన అందిస్తున్న వైద్య సేవలకు ఆ ప్రాంత ప్రజల్లో మంచి ఆదరణ వస్తుంది. హస్తవాసి ఆయుర్వేదిక్ డాక్టర్ గా డాక్టర్ రాజా నరసింహం, తీర ప్రాంత ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు.

వీధి విక్రయదారులకు స్వనిధి సదస్సులు

విశాలాంధ్ర -కావలి :వీధివిక్రయదారులకు కావలి పురపాలకసంఘము నందు కమీషనర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో. సెంట్రల్ స్కీమ్స్ స్వనిధి భి, స్వాభిమానం భి ఫక్వాడ క్యాంపులు నవంబర్ 18 నుంచి డిసెంబర్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు మెప్మా ఎ.పి.యమ్ భారతి పేర్కొన్నారు.ప్రధానమంత్రి ఆత్మనిర్భయ నిధి బ్యాంకు లో డిస్బర్స్మెంట్ లోన్ ఇప్పించి, వీధివిక్రయదారుల అకౌంట్ డిజిటల్ (ఫోన్ పే, గూగుల్ పే, భారత్ పే మొదలగునవి) వాటిలో చేరి ఆర్థికంగా అభివృద్ధి చేయుట లక్ష్యం గా పెట్టుకున్నట్లు భారతి తెలిపారు, వారి యొక్క ఆర్థికమైన వివరాలు సేకరణ స్వనిది సే సమృద్ధి స్కీంలో 8 రకాల స్కీం లో ప్రతి వీధివిక్రయదారులు చేరాలని ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. ఈ స్కీం లు మాతృ వందన స్కీం, జనని సురక్ష యోజన, ప్రధానమంత్రి శ్రమయోగి మంధన్ యోజన, వన్ నేషన్ వన్ రేషన్ కార్డు, ప్రధానమంత్రి జనధన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన మొదలగు స్కీమ్స్ లో ప్రయోజనాలు పొందాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.యస్ అధికారి సౌజన్య, కార్మిక శాఖ అధికారి రమేష్ నాయుడు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుహాసిని మెప్మా సిబ్బంది కిరణ్ కుమార్, రీనా ఎలిజబెత్, లక్ష్మి ప్రసన్న,శైల, సునీత వీధివిక్రయ లబ్దిదారులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.

సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	పాకం పవన్, పాకం సుబ్బమ్మ, బబ్బులు పాకం LP0000000126176	20-ఆగస్టు-24 14- ఆగస్టు-24 నాటికి రూ.652660	సర్వే నం.93, అసెస్‌మెంట్ నం.23, పల్లిపాలెం గ్రామం, కల్లూరు గ్రామ పంచాయతీ, వాకాడు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524415 మరియు 24.5 అంకణాలు లేదా 196 చదరపు గజాల స్థలం, ఇందులో 552 చదరపు అడుగులు.	లాంఛనప్రాయ స్వాధీనత స్వాధీనత తేదీ: 15-నవంబరు-2024

తేదీ: 19.11.2024
ప్రదేశము: నెల్లూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

వీధిలైట్ల వెలుగుకు అంతరాయం లేకుండా చూడండి : కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : నగరవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన వీధి లైట్లు సమయానుకూలంగా పనిచేసే విధంగా ప్రణాళికాబద్ధంగా విధులను నిర్వర్తించాలని విద్యుత్ శాఖ అధికారులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. విజయ్ కుమార్, ఇతర సంబంధిత విభాగాల వారితో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యుత్ స్తంభం ఉన్న ప్రతి ప్రాంతంలో వీధిలైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా, సమయానుకూలంగా వీధిలైట్ల నిర్వహణను పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, మరమ్మతులకు గురైన వాటి స్థానంలో నూతన దీపాలను అమర్చారని ఆదేశించారు. సాయంత్రం వేళ నుంచి తెల్లవారుజాము వరకు అన్ని ప్రాంతాలలో తప్పనిసరిగా విద్యుత్ దీపాలు వెలిగేలా పటిష్టమైన చర్యలు తీసుకొని ప్రతినిత్యం సంబంధిత విభాగం సిబ్బంది, అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి దీపాలను అమర్చాలని కమిషనర్ ఆదేశించారు. విద్యుత్ స్తంభాలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించేందుకు ముందస్తుగా (షెడ్యూల్) ను సంబంధిత శానిటేషన్ సెక్రటరీలకు సమాచారం అందించి వారి పర్యవేక్షణలో చెట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు కమిషనర్ సూచించారు. చెట్ల తొలగింపు షెడ్యూల్ కార్యక్రమాలను ఎనర్జీ సెక్రటరీలు, ఆరోగ్యశాఖ విభాగం సెక్రటరీలతోటి సమన్వయం చేసుకొని పూర్తిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ విజయ్ కుమార్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు, ఆరోగ్యశాఖ అధికారి చైతన్య, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిపిఐ,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలోసచివాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సిపిఐ,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురంలో సచివాలయం ఎదుట సోమవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో యువజన సంఘం ఆధ్వర్యంలో సేకరించిన ఇంటి నివేసిన స్థలాలకు సంబంధించినటువంటి అర్జీలను సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని ఏఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కన్వీనర్ షేక్ మున్నా, ఆ ప్రాంత సిపిఐ శాఖ కార్యదర్శి సర్దార్లు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాల కై గత ప్రభుత్వం ఇచ్చిన పట్టణంలో గ్రామీణ ప్రాంతాలలో ఇచ్చిన భూమి ఇంటి నిర్మాణానికి సరిపోదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానంలో చెప్పినట్లుగా పట్టణంలలో 3 సెంట్లు గ్రామాల్లో2 సెంట్లు భూమిని అందజేయాలి. ఐదు లక్షలతో పక్కా ఇల్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరుతూ సచివాలయాల వద్ద ధర్నా చేయడం జరిగింది. ఇంటికి,వ్యక్తిగత సమస్యలపై అర్జీల సచివాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు షేక్ గౌస్ బాషా. బాదుల్లా, కాజా,సభాషణ, స్థానికంగా ఉన్నటువంటి పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - దగదర్తి : సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి బహుమతులు పొందాలని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు కోరారు. సోమవారం కావలి ఆర్టీసీ బస్టాండ్ లో కొండాపురం, లింగసముద్రం, అల్లూరు రూట్లలో ప్రయాణించిన వారి టికెట్లను లక్కీడిప్ తీసి వారికి విలువైన చీరలను బహుకరించారు. డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్, కావలి వారి సౌజన్యంతో లక్కీడిప్ విజేతలు లింగసముద్రం రూట్ లో ఏసుబాబు, కొండాపురం రూట్ లో కె ప్రతాప్, అల్లూరు రూట్ లో యస్ కృష్ణకుమారి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అక్రమ వాహనాలు, పరిమితికి మించి ద్విచక్ర వాహనాలలో ప్రయాణించడం వలన తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణాలు లేదా అవయవాలు కోల్పోతున్నారని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో సైతం సామూహిక ప్రయాణసాదనాలైన బస్సు, రైలు ప్రయాణాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, అత్యవసరమైతేనే వ్యక్తిగత వాహనాలు ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులను ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) యం కల్పన లక్కీడిప్ విజేతలను అభినందించి, ప్రతీ నెలా బహుమతులు అందజేస్తున్న డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మంచికంటి రామస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, బస్టేషన్ ఇంచార్జి యం రమేష్ బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో గ్రామీణాభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీలు గత వైసిపి ప్రభుత్వం హయాంలో గ్రామ పంచా యతీలలో అభివృద్ధి శూన్యమని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆవేదన వ్యక్తం సోమవారంసర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచల మండలం కురుచర్లపాడు గ్రామపంచాయతీ పరిధిలో నివాసమున్న 600 మంది దళితుల నివాసముంటున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన మేరకు, చిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచన మేరకు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కారం చేస్తున్నామని ఆయన తెలిపారు. కనీసం ఐదేళ్ల వైసిపి పాలనలో మాజీ మంత్రి మాజీ శాసనసభ్యుడు కాకాని గోవర్ధన్ రెడ్డి హరిజన వాడికి రోడ్డుని నిర్మించి ఇవ్వాలని ఆలోచన గానీ ఆ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం రెండున్నర అడుగు లోతు గుంటలో ఉందన్నారు. వర్షాలు వస్తే వర్షపు నీళ్లతో ఆ గది మొత్తం నిండిపోయేటువంటి పరిస్థితి ఉందని, నీళ్లు ని గ్రామస్తులే వచ్చి బయటికి పోసి ఆరిన తర్వాత మళ్లీ పిల్లల్ని స్కూలుకు పంపించే పరిస్థితి ఉందన్నారు. గ్రామంలో కొంతమందికి రేషన్ కార్డులు లేవని,అర్హులైన వాళ్ళకి ఇళ్ల స్థలాలు ,ఇల్లు ఇచ్చినటువంటి పరిస్థితి లేదన్నారు. పెన్షన్ రాని వాళ్ళు ఇంకా ఉన్నారని ఇన్ని సమస్యలతో వాళ్లు అల్లాడిపోతూ ఏదైనా అనారోగ్యం వస్తే పక్క ఊరికి వెళ్లడానికి కూడా సరైన రోడ్డు నిర్మాణం లేనటువంటి పరిస్థితి అని చెప్పి అల్లాడిపోతా ఉంటే ఆనాటి వైసిపి ప్రభుత్వం వైసీపీ నాయకులు సర్వేపల్లి ఆనాటి శాసనసభ్యుడు కాకాని గోవర్ధన్ రెడ్డి కనీసం పట్టించుకున్నటువంటి పరిస్థితి కూడా లేదు కోట్ల రూపాయలు దోచుకొని కరోనా ప్యాలెస్ కట్టుకొని ఆయన ఆయన కుటుంబ సభ్యులు కొన్ని తరాలపాటు బాగుంటే చాలని ఆలోచనతో కాకాని ఉన్నాడని తెలిపారు. అందుకే సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారు అయినా సరే ఇంకా మీడియా ముందుకు వచ్చి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై అవాక్కులు చావాకులు తేలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై అబద్ధాలు చెప్పడం మానుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, వెంకటాచలం మండలం ప్రధాన కార్యదర్శి కాకి శివకుమార్, మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, జనసేన కార్యకర్తలు రవికుమార్, అఖిల్, మనీ, ముత్తుకూరు మండల నాయకులు గొల్ల అశోక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితులు దాతృత్వం..రూ.5000 అందజేత

విశాలాంధ్ర-కావలి: పట్టణంలోని వెంగళరావు నగర్ లో నివాసం ఉంటు ఆటో నడుపుకుంటూ సాఫీగా సాగిపోతున్న ఓ సాధారణ నిరుపేద కుటుంబం. ఒక్కసారిగా ఆ కుటుంబ యజమానికి హై బీ పి వచ్చి కుడి కాలు, కుడి చేయి, నోటి మాట పడిపోయినాయి. (పక్షవాతం)తో మంచాన పడి గత 8నెలలుగా ఇబ్బందిపడుతున్న ఆకుటుంబానికి అండగా మేమున్నాము అని అతనితో కలసి చదువుకున్న స్నేహితులు ఇప్పటికి ఆకుటుంబానికి అండగా నిలుస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు ఆ స్నేహితులు కలసి అతని మందులకు రూ.5,000 అందించారు. ఈ సందర్భముగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా ఆ బాధిత కుటుంబానికి నగదును అందించారు. ఈ సందర్భంగా ఘనీ భాష మాట్లాడుతూ స్నేహం చేస్తే ఇంతలా అందరిస్తారా అని స్నేహితుల సాకారం మరువ లేనిదని వారందరికీ పేరు, పేరున ధన్యవాదములు తెలిపారు. బాదుల్లా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, విశ్వదయ 1994 -1995 బ్యాచ్ ప్రసాద్, బాదుల్లా కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర- కావలి: కావలి క్రిస్టియన్ పేట 1 లైన్ డాక్టర్ శివప్రసాద్ స్పెషాలిటీ హాస్పిటల్లో కావలి నియోజకవర్గం బలిజ సంఘ అధ్య క్షులు తోట వెంకట శేషయ్య అనారోగ్య కారణంగా హాస్పిటల్లో చేరినందున సోమవారం కావలి మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాస్పి టల్‌కు వెళ్లి తోట వెంకట శేషయ్యని పరామర్శించారు. ఆయన ఆరో గ్యంపై ఆరా తీశారు. తొందరగా కోల్కోవాలని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట కావలి నియోజకవర్గం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కావలి ఎమ్మార్వో గ్రీవెన్స్‌కు 6 వినతులు

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ కు ప్రజలు వివిధ సమస్యలపై ఆరు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కావలి మండల పరిధిలో పలు సమస్యలపై ప్రజలు ఆరు అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - దగదర్తి : ప్రజల సమస్యలకు అధికారులు తక్షణ పరిష్కారం చూపాలనిరాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు కోరారు. స్థానిక మండల తహసిల్దార్కా ర్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో ఆయన పాల్గొని ప్రజల సమస్యలపై అధికారులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారో వివరించాలని కోరారు. అత్యధిక సంఖ్యలో పాల్గొన్నటువంటి అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా అధికారులను సుబ్బానాయుడు కోరారు.

ఎమ్మెల్యే సోమిరెడ్డి చొరవతో రైతుల సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-మనుబోలు: ఎమ్మెల్యే సోమిరెడ్డి చొరవతో మండల కేంద్రమైన మనుబోలమ్మ దేవాలయం సమీపంలో కలుజుకు నాలుగు చెక్కలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో చెరువు చెక్కలను ఏర్పాటు చేశారు. ఎంతో కాలంగా రైతు సమస్య పెండింగ్ లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించి సమస్య పరిష్కారం చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, విజయ పాల డిపో చైర్మన్ పచ్చిపాల శ్రీకాంత్ రెడ్డి,సుధీర్ రెడ్డి,సమాధుల నాగయ్య, సుమంత్, పిడూరు సురేష్, వినోద్, పురంధర్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు గ్రామపంచాయతీ పరిధిలోని పంట కాలువలో సోమవారం ఉదయం గుర్తు తెలియనివ్యక్తి మృతదేహాన్ని స్థానికులు చూసి మనుబోలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న మనుబోలు ఎస్సై శివరాకేష్ సంఘటన స్థలానికి చేరుకొని స్వయంగా తానే కాలువలో దిగిమృతదేహాన్ని బయటకి తీశారు. మనుబోలు సీనియర్ జర్నలిస్ట్ బాబు మోహన్ తన వంతు కర్తవ్యం గా పోలీసులకు సహకారం అందించారు. మనుబోలు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుమారు 45 సంవత్సరాల వయసు కలిగిన మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని మనుబోలు పోలీసులు తెలిపారు.

కావలి ఎమ్మెల్యే ముమ్మర పర్యటన

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన కొందూరు రవీందర్ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమానికి కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరై గృహ యజమానులను ఆశీర్వదించారు. అనంతరం కావలి రూరల్ మండలం వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన ఆవుల వెంకయ్య - పద్మ దంపతుల కుమార్తె పోలమ్మ వివాహం ఇటీవల జరిగింది. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న కారణంగా ఆ వివాహానికి హాజరుకాలేకపోయిన క్రమంలో ఆదివారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెంకటేశ్వరపురంలోని వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధుబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ కావలి మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, గౌరవరం టీడీపీ ఇంచార్జ్ బాబుల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సోమయ్య గారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణంపల్లి పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి :మండల పరిధిలోని కృష్ణంపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్)ను మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థినీ విద్యార్థుల పఠన, అభ్యసనా సామర్థ్య నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుటకు విద్యార్థులకు తెలిసిన విషయాలు తెలియని విషయాలకు పరిసరాలను పరిచయం చేస్తూ బోధించాలని, విద్యార్థులకు గుణాత్మక బోధన చేయాలని, ఉపాధ్యాయులు తాము ఎంత సిలబస్ పూర్తి చేసాము అనే విధంగా కాకుండా తాము చెప్పిన విషయాలను విద్యార్థులు ఎంత నేర్చుకున్నారు అనే విధంగా గుర్తించి అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులకు రెమిడీయల్ టీచింగ్ ఇవ్వాలని సూచించారు తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనమును పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారము రుచి సుచికరముగా భోజనం తయారు చేయవలెనని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలించారుఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సరిత ఉపాధ్యాయులు ప్రసాద్ పాల్గొన్నారు.

ముత్తుకూరు పీహెచ్‌సిని సిహెచ్‌సిగా ప్రతిపాదనలు

విశాలాంధ్ర-ముత్తుకూరు :ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిహెచ్ సిగా మార్చేందుకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని కృష్ణపట్నం గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్నందున ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని పరిశీలించిన అనంతరం రాజగోపాల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీలో జ్వరాలు తీవ్రంగా ఉన్నందున జిల్లా వైద్యాధికారి సహకారంతో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి ఇప్పటికే దక్షణమూణాలను, వాటర్ శాంపిల్స్ ని కూడా తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే జ్వరాలు తగ్గుతున్నాయి తప్ప వళ్ళు నొప్పులు ఇంకా ఉంటున్నాయని బాధితులు చెబుతున్నారని వాటిని కూడా పరిశీలించాలని ఇప్పటికే వైద్యులను కోరడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగింది అన్నారు. అలాగే ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏర్పాటుచేసిన పబ్లిక్ హెల్త్ లాక్ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి త్వరలో ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అలాగే పిహెచ్సి లను సిహెచ్ సిలుగా మార్చడం వల్ల అదిగా బెడ్లు వస్తాయని అందువల్ల వైద్య సదుపాయాలు కూడా మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ట్యాంకర్ వచ్చినప్పుడు డ్రమ్ములో నీళ్లు పట్టుకుంటున్నారని వారానికి ఒకరోజు దానిని పూర్తిగా క్లీన్ చేసి ఆరబెట్టుకోవడం వల్ల కొంతమేర జ్వరాలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ప్రతి శుక్రవారం 5 డే ను డ్రైడేరుగా పాటించటం వల్ల ఆరోగ్య సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రోగులకు అవసరమైనటువంటి మందులను కూడా ఉచితంగా ఇస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్లలో కృష్ణపట్నం పంచాయతీకి నిధులు వస్తున్నాయని అయితే అవి ఏమీ అవుతున్నాయో తెలియడం లేదని, చుట్టుపక్కల పరిశ్రమలు ఉన్న పంచాయతీ కృష్ణపట్నం గ్రామమని ఆ పరిశ్రమల ఇస్తున్న సి ఎస్ ఆర్ నిధులు ఏమైపోతున్నాయో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, వాటిని క్లీన్ చేసి పైన మూతలుగా స్లాబ్ తో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రస్తుతం పంచాయతీ నిధులు లేనందున ఆయా పరిశ్రమలను సిఎస్ఆర్ నిధులు కింద పంచాయతీకి నిధులను జమ చేయాలని కోరడం జరిగిందని అవి వచ్చాక పంచాయతీలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, నాయకులు ముని రెడ్డి, ఏ కొల్లు కోదండరామయ్య, కారణం ఏడుకొండలు, బోలిగర్ల శ్రీనివాసులు, అక్కయ్య గారి ఏడుకొండలు, తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో నాగమణి, వైద్యులు దేవి కృప, స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగ శిక్షణకు రిజిస్టర్ చేసుకోండి - కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ఉద్యానవనాల్లో ప్రజలకు ప్రతిరోజు యోగా ద్వారా శారీరక వ్యాయామాన్ని అందించేందుకు అర్హులైన శిక్షకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కమిషనర్ సూర్య తేజ ప్రకటించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శారీరక శ్రమను వ్యాయామం ద్వారా కలిగించే విధంగా యోగా ప్రక్రియను నగరవ్యాప్తంగా ఉన్న అన్ని పార్కులలో అందుబాటులోకి తేనున్నామని తెలిపారు. ఆసక్తిగల యోగా శిక్షకులు రానున్న శనివారం లోపు నగరపాలక సంస్థ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకొని తమ పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు దారులను ప్రభుత్వ యోగా శిక్షకుల ఆధ్వర్యంలో ఎంపిక చేసుకొని ప్రతి ఒక్క పార్కుకు ఒక యోగా శిక్షకుడిని నియమించి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు పార్కుకు విచ్చేసే సందర్శకులు, ప్రజలకు శిక్షణ అందించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు. దరఖాస్తుదారులు తమ వివరాలను నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ వాట్సాప్ నెంబర్ 9494018118కు పంపించాలని సూచించారు. అదేవిధంగా పన్ను బకాయిదారులంతా బాధ్యతగా బకాయిలను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడవలసిందిగా కమిషనర్ కోరారు. నగరవ్యాప్తంగా పార్కులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రజల నుంచి వసూలు చేసిన మొత్తాలనే వెచ్చిస్తున్నా మని, ప్రజలంతా తమ ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు.

కోవూరు సచివాలయం ఎదుట సీపీఐ నిరసన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:భారత కమ్యునిస్టు పార్టీ, వ్యవసాయక కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోవూరు గ్రామ సచివాలయంవద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి కిఇంటి నివేసిన స్థలాల కొరకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య, సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి రామరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండూరి కామేశ్వరరావు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, కోవూరు ఎన్ఎస్ఆర్ కాలనీ శాఖ కార్యదర్శి బొమ్మి విజయ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మన్నే పల్లి శ్రీనివాసులు, పొంగులూరు విజయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం సహాయకార్యదర్శిరామచంద్రయ, పిఆర్ఆర్ కాలనీ శాఖ కార్యదర్శి ఎకుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

యల్లయ్యపాలెంలో సచివాలయంఎదుట ధర్నా-సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: భారతకమ్యునిస్టుపార్టీ, వ్యవసాయక కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం యల్లాయపాలెంగ్రామ సచివాలయంవద్ద జరిగిన నిరసనకార్యక్రమంలో సచివాలయం కార్యదర్శికి అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య భారత కమ్యునిస్టు పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి రామరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండూరి కామేశ్వరరావు ప్రజానాట్యమండలిజిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ సిపిఐ కొడవలూరు మండల కార్యదర్శి నందిపోగు రమేష్ బాబు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు అండగా మాలేపాటి సోదరులు

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని ఉలవపాళ్ళ గ్రామానికి చెందిన ఎస్.లక్ష్మి, వారి కుటుంబ సభ్యులు సోమవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడుని, వారి సోదరులు మాలేపాటి రవీంద్రనాయుడును దగదర్తిలో కలిసి వారి అనారోగ్య పరిస్థితిని తెలియ జేశారు. వెంటనే స్పందించిన మాలేపాటి సోదరులు నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో వారిని చేర్పించి తక్షణ చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

తప్పులతడకగా బోగోలుచెరువు ఓటర్ జాబితా

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు చెరువు ఆయకట్టు సాగు నీటిసంఘాల ఓటరు జాబితా,నీటి పారుదల శాఖ యిచ్చిన జాబితాకి, రెవిన్యూ శాఖ తయారు చేసిన జాబితాకు తేడాలు వున్నాయని, తప్పులు తడకలాఉన్న జాబితానుసరి చేయాల్సిన అవసరం ఎంతైనాఉందని బోగోలు మండల వైకాపా కన్వినర్ మద్ది బోయిన వీరరఘు సోమవారం ఒక ప్రకటనలో తెలిపాడు. దీనికి సంబంధించి 20-1సర్వే నెంబరులోవున్న అనుభవ దారులు ఎవరూ ఓటరుజాబితాలోలేరన్నారు. అలాగే సర్వేనెంబర్175కు సంబంధించి నీటిపారుదలశాఖ కేవలం 40సెంట్లుమాత్రమే ఆయ కట్టులో ఉన్నట్లు కనపరిస్తే, రెవిన్యూశాఖ వారు 7ఎకరాలుఉన్నట్లు జాబి తాలో చేర్చివున్నారన్నారు. వీరంతా చెరువు ఆయకట్టుదారులు కాద న్నారు. సర్వేనెంబర్ 35,34 కుసంబంధించి ఆయకట్టు దారులను ఓటరుజాబితాలో చేర్చలేదని ఈవిషయమైరెవిన్యూ వారికిసమాచారం ఇవ్వటమే కాకుండా వ్రాతపూర్వకంగా తెలియపరచివున్నామన్నారు. పై విషయాలపైతాసిల్దార్ సమగ్రంగా విచారించి ఓటరుజాబితా తయారు చేయవలసినదిగా అధికారులను కోరారు.

గ్రంథాలయాల విశిష్టతపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర -కావలి : గ్రంథాలయాల విశిష్టతపై అవగాహన పెంచుకొని, జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలని కావలిలోక్ అదాలాత్ సభ్యులు ఎం. మాల కొండ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కావలి మండలం సర్వాయిపాలెం పంచాయతీ "మాతినిపాలెం" గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రంథాలయాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గ్రంథాలయాలపై అవగాహన పెంచుకొని తరచుగా గ్రంథాలయాలు సందర్శించి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఆ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు హనుమకుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతవహించిన ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ అధ్యక్ష వహించి మాట్లాడుతూ పాఠశాలల్లోని బాలబాలికలు ఖాళీ సమయంలో గ్రంథాలయాల్లో సమయం గడిపి దేశభక్తిని సమాజ విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. మరో ఉపాధ్యాయులు అన్నవరం హనుమకుమార్ మాట్లాడుతూ నేను లైబ్రరీ సైన్స్ చేసి నేను పనిచేస్తున్న పాఠశాలలో గ్రంథాలయాల్ని ఏర్పాటు చేసి సొంత నిధులతో పుస్తకాలను కొనుగోలు చేసి, విద్యార్థులకు అందుబాటులో ఉంచడం వల్ల ఎంతో సంతోషంగా ఉండడం తెలియజేశారు. గ్రంథాలయాలపై విద్యా ర్థులకు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అంద జేశారు.

శిథిలావస్థలో సంక్షేమ హాస్టళ్లు.. కాపాడండి

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర -కావలి :కావలి :సంక్షేమ హాస్టళ్ళు శిదిలావస్థల్లో ఉన్నాయి... కాపాడాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద దళిత సంఘర్షణ సమితి అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో నిరసన తెలిపి గ్రీవెన్స్‌డే సందర్భంగా ఆర్‌డిఓకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ మన జిల్లాలో సాంఘీక సంక్షేమ హాస్టళ్ళు 150దాకా ఉండేవి అని తెలియచేసారు. అందులో దాదాపు 12వేల మంది పిల్లలు చదువుకుంటున్నారని తెలిపారు. అలాంటిది గిరిజన సంక్షేమ హాస్టళ్ళు 25వ దాకా ఉంటే 12వరకు కుదించారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో అల్లూరు, విడవలూరు, కొడవలూరు, దగదర్తి, జలదంకి, కలిగిరిలో ఉంటున్నటు వంటి బాలికల హాస్టళ్ళు ఎత్తివేసారని తెలిపారు. బాలికల అక్షరాస్యత రోజురోజుకు క్షీణించి పోతుందన్నారు. సంక్షేమ హాస్టళ్ళను దాదాపుగా 3వ వంతుగా ఎత్తివేసారని తెలిపారు. బడుగు వర్గాల బాలికల, బాలుర హాస్టళ్ళను ఎత్తివేయడం వలన సంబంధించినటువంటి పిల్లలు కూడా ఉపాధి పనులకు పోతున్నారని అన్నారు. పై చదువులకు పోయే అవకాశాలు లేకుండా పోతుందన్నారు. దాదాపు 2 సంవత్సరాల నుండి కాస్మోటెక్ చార్జీలు ఇవ్వడం లేదన్నారు. పరుచుకొనే దుప్పటి, కప్పుకునేందుకు దుప్పటి, నోట్‌పుస్తకాలు దాదాపు అన్ని సౌకర్యాలు ఇవ్వక పోవడం వలన పట్టణ ప్రాంతాలలో ఫ్లెక్సీలు చించుకొని కప్పుకుంటున్నారని తెలిపారు. ఫ్యాన్‌లు, కిటికీలు లేవని తెలిపారు. దోమలను నివారించడానికి మెష్‌లు కూడా లేవన్నారు. ఈ విధంగా హాస్టళ్ళు క్షీణించడం వలన పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేవలం ఉద్యోగస్తుల పిల్లలు మాత్రమే చదువుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సంక్షేమ హాస్టళ్ళపై దృష్టిపెట్టి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెరుకూరి జనార్ధన్, రత్నాకర్, ఏసుపోగు విజయకుమార్, జరుగుమల్లి విజయరత్నం పాల్గొన్నారు.